మావారు కలెక్టర్! ఆ వసవి తెలుసుకుంటే చాలు నా గుండెనిండా ఆనంద తరంగాలు ఉవ్వెత్తున లేచిపోతుంటాయి. కళ్ళనిండా వెలుగురేఖలు వెల్లి విరుస్తుంటాయి.

నా పెళ్ళి కలెక్టరుతో స్థిరపరచబోతున్నారని విన్ననాడే నా గుండె లయ తప్పింది. నా మనసు కలల గూళ్లు కట్టుకోసాగింది.

కానీ నా పెళ్ళి తాలూకు అప్పుల జాబితా విన గానే ఆకాశపుటంచులు తాకేయత్నం చేస్తున్న అంతరంగం తరంగంలాగ చప్పబడిపోయింది. ఆడపిల్లని కన్న నేరానికి ఆమె కన్నె చెరని విడిపించడానికి తాపత్రయపడ్డ పాపానికి నాన్నకి విధించబడిన శిక్ష అది. ఆ శిక్షకి పరిమితిలేదు.

రోజ్ గార్డెన్ గొప్పతనాన్ని వర్ణించాలని ఉన్నా అంత శక్తి నాకు లేదనిపించింది.

ఊటీనుండి తిరిగి వచ్చాం అక్కడి అనుభూతుల్ని మనసులో మధురంగా దాచుకుని! విజయవాడ ఊటీముందర వెలవెలపోయినట్లని



# మనసులకు మాత్రమే

## గురజాడ శోభాపేరిందేవి

'కట్నం మరీ ఎక్కువ' అని అమ్మా నాన్నా ఆనుకోవడం విన్నాక కలలన్నీ కల్లలయిపోయినట్లు, కలల తాలూకు గూళ్లు పెకిలించుకుపోతున్నట్లూ అనిపించింది.

ఆడపిల్లని కనగానే తల్లిదండ్రుల బాధ్యత పూర్తికాదు. ఆమె కోరిక ప్రకారం పెళ్ళి జరిపిస్తేనే వారిబాధ్యత తీరినట్లు లెఖ్ఖ అని నా కన్నె మనసు మూల్గసాగింది.

కానీ కలెక్టరునే నా భర్తగా నిర్ణయించడంతో ఎగిరి గంతులేయాలనిపించింది. ఫలానా రాగం అనేది లేకుండా అన్ని రాగాలూ కలిపి పాడుతూ తాళం వేయాలనిపించింది.

ఆకాశమంత పందిరిలో, భూదేవంత అరుగు మీద అక్షింతల జోరుమధ్య, కన్నెల అసూయతో కూడిన కన్నులమధ్య, వాయిద్యాలు దిగంతాలను తాకే విధంగా వాయిస్తుండగా నేను కలెక్టరుగారి సతీమణినై పోయాను.

నాన్న జీవించి ఉన్నంత కాలం అది కొరడా ఝళిపిస్తూనే ఉంటుంది. నీటి బిందువులు రెప్పల తలుపులు ఛేదించుకుని బుగ్గలమీదకి దిగి, మెడ మీదకి దూకి అంతటితో ఆగకుండా గుండెల్లోకిచేరి గువ్వలాగ ఒదిగిపోయి తమ వేదనని నేరుగా గుండెకే వినిపించాయి.

వారితో ఊటీకి వెళ్ళిన నేను ఈ ఊరుని, ఊర్లోనివారిని వారి వేదనని నాకు తెలియకుండానే విస్మరించాను.

ఊటీ నాకు చాలా నచ్చింది. అక్కడి వాతావరణం, వస్త్రధారణ, ఇళ్ళ నిర్మాణం, రోడ్ల పరిశుభ్రత చూసిన నాకు ఆశ్చర్యానందాలు కలిగాయి. నేనున్నది భరతావనిలోనేనా అన్న అనుమానంకూడా కలగకపోలేదు.

మల్లెపూల జల్లులను దేవతలు కురిపిస్తున్నారేమో అన్న భావం కలగజేసే మంచు. ఆ మంచు బిందువులతో ఒడలు తడిసినా పరవశిస్తూ గుబాళించే పూబాలలు. లెక్క లేనన్ని కాయలను మోస్తున్న మహారాణీలలాగ నిలబడిన ఎన్నెన్నో చెట్లు! యూకలిప్టస్, సుగంధద్రవ్యాలు, మంచి గంధం ఇక్కడి ప్రకృతి సంపద ప్రసాదాలు.

పించింది. కానీ ఇక్కడి కలెక్టరుగా శ్రీవారు పొందుతున్న గౌరవమర్యాదలూ వారి సతీమణిగా గౌరవాన్నందుకుంటున్న నా ప్రస్తుత స్థితీచూసాక ఊటీలోని ప్రకృతి దృశ్యాలను చూసినదాన్ని కంటె ఎక్కువ హాయిని పొందాను.

ఊరిలో ఎక్కడ ఏం జరిగినా మాకు ఇన్విటేషన్ వస్తుంది. చక్కగా ముస్తాబై వెళ్ళొచ్చు. మునుపైతే ఎక్కడికి వెళ్ళవలసి వచ్చినా ఏమి చేయవలసొచ్చినా అన్నీ వచ్చినట్లు మేమే చేసుకోవలసి వచ్చేది.

కానీ ఇక్కడ అలా కాదు. కాలు కదిపే పని లేదు. ఎక్కడికి వెళ్ళాలన్నా బస్సులకోసం గంటలకొద్దీ ఆగనక్కరలేదు.

వాహనం ఎల్లవేళలా ఎదురు చూస్తుంటుంది. డ్రైవర్ మేము రాగానే డోరు తెరుస్తాడు ఆహ్వాన గీతాన్ని ఆలపిస్తున్నట్లుగా!

కలలు నిజం కావడం సినిమాలకే పరిమితం కాదనిపించింది ఇదంతా చూస్తున్న నాకు.

మావారు సిగరెట్లు విపరీతంగా కాలుస్తారు. నాకా వాసనంటేనే ఎలర్జీ !

సినిమాలు తెగ చూడడంవల్ల లిక్కర్ అంటే అదోలాంటి భయం ఏర్పడిపోయింది. లిక్కర్ = విలన్ ! అని అచ్చు గుద్దబడింది మనసులో ! కానీ వారికి బాగా అలవాటుంది.'

ఆ ఆలోచనలన్నింటినీ కట్టకట్టి కిరోసిన్ పోసి తగలపెట్టెయ్యక తప్పలేదు. అయినా నాకు బాధ కలగలేదు సరికదా సంతోషంగా అనిపించింది. మగవాడన్నాక సవాలక్ష పనులూ, సవాలక్ష అలవాట్లూ ఉంటాయి. అవన్నీ కట్టించుకో కూడదు అని తీర్మానించుకున్నాను.

కృష్ణానదీ పుష్కరాలు రావడంతో విజయవాడని నవ వధువుగా తయారుచేసారు. నది

ఈ ముస్తాబంతా పూర్తిచేసుకున్నాక అద్దంముందరనిలబడ్డాను. అలా నిలబడ్డ నాకు అటునుండి కదలబుద్ధి కాలేదు. నా కళ్ళకి నేను విరిసిన గులాబిపువ్వులాగ కనబడ్డాను. మారాంచేస్తూన్న కాళ్లని బలవంతంగాకదిల్చా.




రాత్రి సైతం పట్టపగలులాగ తోపించే సోడియమ్ లైట్లు, సున్నగా జారిపోతున్నట్లుగా ఉన్న రోడ్లు' ఫక్కుమని నవ్వేపూల సొబగులతో రాజసం ఉట్టి పడే భావనని కలగ జేసే_ పార్కులూ ! ఎంత అందంగా తయారైందని మా ఊరు ! ఎగ్జిబిషన్ పెట్టారు. అందులో అన్ని హంగులూ అమర్చారు.

పుష్కరాలు చూడవచ్చిన మా వాళ్ళంతా నన్ను చూసి మురిసిపోయారు. బామ్మ దృష్టి తీసింది. అమ్మ రంగు వచ్చి నునుపు తేలిన నా బుగ్గలపై చిరుముద్ర వేసి ఆశీర్వదించింది. నాన్న మీసాల చాటు నుండి ఇదంతా చూస్తూ నవ్వు కున్నారు.

టేన్సింగ్‌నార్కే హిమాలయాల నెక్కడానికి ఎంత అవస్థ పడ్డాడు అది ఎక్కాక ఎంత గర్వ పడ్డాడు ! కానీ నా స్థితి అంతకంటె గొప్పగా తోచింది. ప్రయాసేమీ లేకుండా పర్వతాధిరోహణ అంటే మాటలా ? ఆ ఘనత నాకే దక్కినట్లని పించింది.

దసరా పండగ వచ్చింది.

మా ఊరు పగలూరేయన్న తేడా లేకుండా వెలిగిపోతోంది.

'దసరా మామూళ్లు ముందర మీచేత్తో ఇవ్వాి అయ్యగారూ' అంటూ వచ్చిన వాళ్ళు లెఖ్ఖలేనంత మంది !

దసరా వేషాలు మా ముందరే మొదట ప్రదర్శిస్తున్నారు.

కనకదుర్గ గుడిలో అమ్మవారిని రోజుకో అవతారం లాగ తయారుచేస్తున్నారు. మేము హాయిగా వచ్చి క్యూనంతటినీ దాటుకుని దర్శనం చేసుకుని వస్తున్నాం !

ఇవాళ మహర్నవమి ! శుక్రవారం ! కనక దుర్గ అవతారం ఎత్తుతుంది అమ్మవారు.

తెల్లవారు జామునే లేచి తలస్నానం అవీ చేసి గుడికి వెడదాం అనుకుంటూ పడుకున్నాను నిన్నరాత్రి. కానీ బాగా వెలుతురు వచ్చేదాకా మెలుకువ రాలేదు కాలేజీలో చదివే రోజుల్లో అయితే చదువుల గోలవల్ల త్వరగా లేచిపోయే దాన్ని !

చదువు పూర్తయినా నిద్రపోనిచ్చేవారు కారు అమ్మా బామ్మా ! ఆడపిల్ల ఆరు కొట్టకముందే లేవాలి అని లేచే దాకా ఊరుకునేవారు కాదు ఇప్పుడు పనితక్కువై సోమరితనం పెచ్చు తోంది.

లేవగానే త్వరత్వరగా తలంటుపోసుకున్నాను. వార్డ్‌రోబ్ ముందుకు వచ్చాను.

'ఏం చీర కట్టుకోవాలి ?' అన్న నా ప్రశ్న ఎన్ని చీరలు చూసినా ప్రశ్నగానే మిగిలి పోయింది. కొత్త చీర ఉంది కానీ అది ఇప్పుడు

కట్టుకుంటే నా స్టేటస్‌కి అణుగుణంగా ఉండదని పించింది.

చివరికి నేవీబ్లూకి మెజంతా కలర్ బోర్డర్ ఉన్న బెనారస్ షిఫాన్ చీర కట్టుకున్నాను. చీరలోదే జాకెట్టు కూడా! కెంపుల సెట్టు పెట్టుకున్నాను. కెంపు రంగు బొట్టు, గోళ్ళ రంగు, చెప్పులు, రోజా పువ్వు! హెయిర్‌క్లిప్పూ!

ఈ ముస్తాబంతా పూర్తి చేసుకున్నాక అద్దం ముందర నిలబడ్డాను. అలా నిలబడ్డ నాకు అటు నుండి కదలబుద్ధి కాలేదు. నా కళ్ళకి నేను విరిసిన గులాబిపువ్వులాగ కనబడ్డాను. అటునుంచి కదలమని మారాం చేస్తూఉన్న కాళ్ళని బలవంతంగా కదిల్చాను.

"నేను రెడీ" అన్నాను మా ఆయన వైపుకు తిరిగి!

ఆయన రెడీ అయి అరగంటయిందిట!

డ్రైవర్ డోర్ తెరిచి పట్టుకున్నాడు. మేమెక్కగానే మూసేసి కారు స్టార్టు చేసాడు. కారు పరుగెత్తసాగింది

ఈసురోమంటూ నడుచుకుంటూ, మెట్లెక్కుతూ గుడికి వెడుతున్న ఆడవారిని చూసి నాకు గర్వంగా అనిపించింది.

మేము కారు దిగగానే గుడిలోని వ్యక్తులు హడావిడి పడిపోతూ ఆహ్వానించారు ముందూ వెనకా మనుష్యులు మమ్మల్ని ముందుకు తీసుకు వెళ్ళారు.

పెద్దాపురం చాంతాడు గురించి వినడమే తప్ప చూసి ఎరగను.

అమ్మవారి దర్శనం కోసం ఏర్పడిన క్యూని చూసిన నేను ఆ చాంతాడేదో ఇలాగే ఉంటుందేమో అనుకున్నాను. ధర్మదర్శనం క్యూ గురించి చెప్పడం అనవసరం! ఎంత చెప్పినా (ఆ క్యూ గురించి) తక్కువే అవుతుంది.

'కలెక్టరుగారూ సతీమణీ వచ్చారు జరగండి' అని క్యూలలో పడిగాపులు పడుతున్న జనాన్ని అదిలించి మమ్మల్ని లోపలికి రమ్మన్నారు గుడి సిబ్బందివారు

ముందుకు నడుస్తూనే ఒక్కసారి తల తిప్పి చూసాను.

క్యూలో గంటల తరబడి నిలబడడంవల్ల అలసటగా కనిపిస్తున్న మనుష్యులు మా వైపు అదోలా చూస్తున్నారు. అది అసూయే అని తీర్మానించింది మానసం!

సేవకుల మధ్య నడిచి వస్తున్న మహారాజా మహారాణుల తేజస్సులతో వెలిగిపోతున్న మేము ముందుకు నడుస్తున్నాం!

ఇంతలో-

"మంత్రిగారొస్తున్నారు వారి సతీమణితో సహా!" అన్నారెవరో.

అంతే!

మళ్ళీ హడావిడి! గోల!

మా చుట్టూ నిలబడ్డవారు ముందుకుపోక వెనక్కి పరిగెత్తారు మా వారూ అనుసరించారు.

మాంత్రికుడు రాజకుమార్తెని ఎత్తుకుపోయి నిర్జీవ ప్రదేశంలో ఉంచితే ఎలా ఉంటుందో అలాగే ఉంది ప్రస్తుత నా స్థితి.

నాకు ఉక్రోషం తన్నుకు వచ్చింది కళ్ళు నీళ్ళతో నిండాయి.

అంతా నా దగ్గరికి వచ్చారు.

"మా ఆవిడ కూడా వచ్చిందండీ" అని

"వందితా ఇలారా" అని పిలిచి మంత్రిగారికి సతీమణికి పరిచయం చేసారు మా వారు.

ఆ క్షణంలో నాకు నేనే ఓ సేవకురాలిలాగ తోచాను. నిట్టూర్పును మింగేస్తూ నమస్కరించాను.



తాగి

"మావారు తరచుగా తాగి ఇంటికొస్తుంటారు" అంది సావిత్రి.

"అదృష్టవంతురాలివి" అంది గాయత్రి.

"అదేం ! ఆశ్చర్యంగా అంది సావిత్రి

"హఁ ... నా అదృష్టాన్నే చెప్పుకోవాలి, మావారు తాగి బార్లోనే నిద్రపోతారు అంది గాయత్రి.

-ఎమ్. రాధాకిషన్ (అశ్వారావుపేట)

హుందాగా నవ్విందావిడ.

చిలకాకుపచ్చకి గులాబి రంగు ఉన్న కంచి పట్టు చీర కట్టుకుంది. బోర్డరు మోకాళ్ళదాకా ఉంది. రవ్వల నగలు ఆమె ఒంటి మీద మెరిసిపోతున్నాయి.

ఆవిడ ముందర నేను వెల్లవేయని ఇల్లులాగ, పటుత్వం సడలిన వ్యక్తిలాగ, అట్ట చిరిగి లోపల కూడా అక్కడక్కడ చిరిగిపడుతున్న పుస్తకంలాగ, ఉప్పు వేయని కూరలాగ కనిపించినట్లనిపించింది.

మంత్రిగారినీ వారి భార్యనీ అతి మర్యాదగా లోపలికి తీసుకువెడుతున్నారు. స్వాములవారిని అనుసరిస్తున్న భక్త బృందంలాగ! అనుసరించక తప్పలేదు.


"ముందర మీ పూజ కానిచ్చేస్తాను" అన్నాడు మంత్రిగారితో పూజారి.

"అబ్బెబ్బే ముందర వచ్చింది ఇతనుకదా ఇతని పూజే చేయండి" అన్నారు మంత్రిగారు. ఆయన సతీమణి తీక్షణ దృక్కులను పట్టించుకోలేదు.

అమ్మవారి కోసం చీర తెచ్చిన మాట వాస్తవమే అయినా ఆ కొత్త చీర తర్వాత నేను కట్టుకుందామని అనుకున్నాను. కానీ మంత్రిగారి సతీమణి ఎదుట చిన్నబోవడం ఇష్టంలేక మూడు వందలుపోసి కొన్న వెంకటగిరి జరీ చీరని వదులుకున్నాను. ఎవరో వీపు మీద వాతలు పెడుతున్నట్లుగా గడగడా మంత్రాలు చదివేసి అయిదు నిముషాల్లో అరగంట పూజ కానిచ్చేసాడు పూజారి.

మంత్రిగారి పూజ గంటసేపు నిర్విఘ్నంగా సాగింది. వాళ్ళు ఎర్రటి బెనారస్ పట్టు జరీ చీరని అమ్మవారికి ఇచ్చారు. అందుకే కాబోలు

ముస్తాబు....



ఆవిడ కళ్ళు గర్వంగా మెరిసిపోతున్నాయి. ఆ మెరుపులకి ఏ మాత్రం తీసిపోవటంలేదు రవ్వల నగలు. నా వైపు పురుగుని చూసినట్లు చూస్తూ ఉంది. ఆవిడ కళ్ళ అమ్మవారివైపుకంటె నావైపే ఎక్కువగా చూస్తున్నాయి నా కళ్ళ అంతే!

ఒక్కసారి చూపులని దేవి వైపుకు తిప్పాను.

ప్రశాంతంగా ఉన్న చూపులు 'నీ సంగతి నాకు తెలుసులే' అంటున్నాయి. ఎర్రటి పెదవుల వెనక తెల్లటి దరహాసం!

తల్లి నన్ను పరిహసిస్తున్నట్లనిపించింది.

ఉలిక్కిపడ్డాను.

"ఆడదానివైన నాకే లేని అహంభావం నీకెందుకే?" ఏముందని ఆ మిడిసిపాటు?" నీ రాచమర్యాదలకి ఏదో లోపం వాటిల్లిందని ఎందుకా కృంగిపోవడం? అటు చూడు ఆ మగవారి ముఖాలు చూసి ఆలోచించు" అని అమ్మనాతో అంటున్నట్లు తోచింది.

నేను మంత్రిగారివైపూ శ్రీవారివైపూ చూసాను. వాళ్ళిద్దరి ముఖాలు ప్రశాంతంగా ఉన్నాయి.

మంత్రిగారి సతీమణివైపు చూసాను. రవ్వల గాజులు గలగలలాడిస్తూ నా వైపు చూస్తోంది.

నాకు చెప్పలేనంత సిగ్గేసింది.

హోదాల్లో ఉన్నవారికి లేని గర్వం పొగరు మాకు ఎందుకున్నాయి? స్త్రీలని సహనశీలురని శాంతస్వరూపులనీ అంటారే! మరి స్త్రీలలోనే ఈ అసూయా, ద్వేషాలను గురించి ఎవరూ ఎక్కువగా ప్రస్తావించరేం?

మంత్రిగారి సతీమణి ముందర నేను గాలి తీసిన బెలూన్‌లాగా ఉన్నాను కనకే ఈ భావం కలిగింది. అలా కాకుండా కలెక్టరుగారి సతీమణిగా మర్యాదలు అందుకుని ఇంటికిపోయుంటే ఇలా ఆలోచించేదాన్నే కాదు

చీకటిలోనే తారలు కనిపించినట్లుగా విచారంలోనే సత్యాలు దర్శనమిస్తాయిఅన్న పెద్ద మనిషి నిజంగా ఎంత లోతుగా ఆలోచించి ఆ మాటన్నాడో!

"ఈ ప్రపంచంలో శ్రామికవర్గంకన్నా హీనంగా దోచుకోబడుతున్నది స్త్రీలే" అన్నాడు లెనిన్!

దానికి కారణం స్త్రీలే!

మంత్రిగారి సతీమణినంటూ ఆవిడ, కలెక్టరుగారి సతీమణినంటూ నేను మాలాగే ఫలానా వారి తల్లులం, ఫలానా వారి కూతుళ్ళం అంటూ మిగిలిన ఆడవాళ్ళందరమూ మా మా వ్యక్తిత్వాలను చంపుకుంటున్నాం!



తరచుగా

"మీ దేశంలో తరచుగా ఏం వస్తుంటాయి?" అడిగాడో విదేశీయుడు భారతీయుడిని.

"తుఫాన్‌లు... ఎలక్షన్లు?" చెప్పాడు భారతీయుడు.

-కె.వి. సత్యనారాయణమూర్తి
(కొండసముద్రం)

"ఫలానా ఆవిడ మొగుడ్ని" 'ఫలానా ఆవిడ కొడుకుని' అని మగవాడు చెప్పుకుంటున్నాడా?

ఫలానా వారికి చెందినట్లు చెప్పుకోవడమే కాక మధ్య మాకు కొమ్ములేవో వచ్చినట్లు తిరగడం ఎంత హేయం!

ఆలోచనలు అల్లాచుట్టి అరడి పెడుతుండగా పండికగా వెలగవలసిన నా వ్యక్తిత్వం గురించి ఆలోచిస్తూ వెనుదిరిగాను. *


తెల్ల మచ్చలకు చికిత్స



దాంపత్య జీవితాన్ని ఆనందించండి



తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

3 సైజ్ ధర రూ. 35/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం.

SHYAM AYURVED BHAVAN (AB)
P.O. KATRI SARAI (GAYA) PIN : 805 105

సకుటుంబంగా చదువుకోడానికి చక్కని కాలక్షేపానికి
ఆంధ్రభూమి
సచిత్ర మాస పత్రిక
నేటి మాస పత్రికలలో మేటి పత్రిక